# తస్బీహ్ నమాజు

ప్రవక్త ముహమ్మద్ﷺ హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్﵁ గారికి ఇలా బోధించారు: ‘‘ఓ బాబాయి మీకు ఓ ప్రార్ధన నేర్పుతాను దాని వలన మీరు ముందు వెనుక చేసిన పాపాలను, క్రొత్త పాత పాపాలను, తెలిసీ తెలియక చేసిన పాపాలను, చిన్న పెద్ద పాపాలను, రహస్యంగా బహిరంగంగా చేసిన పాపాలన్నిటినీ అల్లాహ్ క్షమిస్తాడు.

## నమాజు విధానం

1) కాబతుల్లాహ్ దిశకు తిరిగి నిలబడాలి.
2) నాలుగు రకాతులు 2+2 రెండు రెండుగా చదవాలి.
3) నమాజు కొరకై నియ్యత్ మనసులో అనుకోవాలి.

https://teluguislam.net


4) తరువాత **సూరతుల్ ఫాతిహా** చదవాలి. ఆ తరువాత వేరొక సూరా చదవాలి. ఆ తరువాత అలాగే నిలబడి 15 సార్లు:

**''సుబ్‌హానల్లాహి, వల్ హమ్‌దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్''** **سُبْحَانَ اللَّه وَالْحَمْدُ للَّه وَلا إِلَهَ إِلاَّ اللهُ وَاللَّهُ أَكْبَرُ**

అని చదవాలి.

తరువాత రుకూ చేసి (రుకూ దుఅలు చదివిన తరువాత) **''సుబ్‌హానల్లాహి, వల్ హమ్‌దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్''** పది సార్లు చదవాలి. తరువాత రుకూ నుండి లేచి నిలబడి తిరిగి అవే పదాలను పదిసార్లు చదవాలి.

తరువాత మొదటి సజ్దాలో (సజ్దా దుఆలు చదివిన తరువాత) **పది సార్లు,** తరువాత సజ్దా నుండి లేచి కూర్చుని **పది సార్లు,** తరువాత రెండవ సజ్దాలో **పది సార్లు,** సజ్దా నుండి లేచి కూర్చుని **పది సార్లు: ''సుబ్‌హానల్లాహి, వల్ హమ్‌దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్''** అని (ఒక రకతులో 75 సార్లుగా) చదవాలి.

రెండవ రకాతు మొదటి రకాతువలే చదవాలి. తరువాత ఖాయిదా దుఆలు చదివి రెండు వైపుల సలాము చేసి నమాజు ముగించి తరువాత అదే విధంగా రెండు రకాతులు చదవాలి.

ఓ బాబాయి! మీరు ఈ నమాజును ప్రతి రోజు, లేదా ప్రతి వారానికి, లేదా ప్రతి నెలకు, లేదా ప్రతి సంవత్సరమునకు ఒకసారి చదవగలిగితే చదువుకోండి. లేదా జీవితంలో కనీసం ఒక సారైనా చదవండి.

(అబూదావూద్:1297, ఇబ్నుమాజా:1387).

★తస్బీహ్ నమాజు సామూహికంగా నెరవేర్చుటకు ఆధారాలు లేవు.